www.prajasakti.com

ప్రజాశక్తి

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం 6 మార్చి 2023



అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో

మహిళల సమానత్వ సాధనకు ఉద్యమం

ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలంతా ఏకతాటిపై నిలిచి మహిళలపై నేటికీ కొనసాగుతున్న అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించి సమానత్వ సాధనకు కృషి చేయాలని ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలు రంగాల్లో పనిచేస్తున్న ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా విటపు బాలసుబ్రహ్మణ్యం, రంజిత నళిని, సైకాలజీ ప్రొఫెసర్ గాయత్రి, ఎల్ఐసి యూనియన్ మహిళా విభాగం కన్వీనర్ పిసి మాళవిక చక్రవర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి విటపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహిళలు 113 ఏళ్ల కిందట అమెరికాలోని న్యూయార్క్‌లో వస్త్ర మిల్లులో పనిచేస్తున్నటువంటి మహిళా కార్మికులు పనిగంటలు, కనీస వేతనాల కోసం, ఓటు హక్కు కోసం పోరాటం చేశారన్నారు. ఆ సందర్భంగా జరిగిన కాల్పుల్లో యజమానుల చేతిలో 35 మంది మహిళలు మృతిచెందారన్నారు. ఆ దుర్ఘటన ప్రపంచ దేశాల్లోని మహిళా లోకాన్ని కలిచివేసిందన్నారు. ఆ నేపథ్యంలో వివిధ దేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చ జరిగిందన్నారు. ఆ సందర్భంగా ఓ ప్రణాళి కాబద్ధంగా ముందుకెళ్లాలని నిర్ణయించారన్నారు. అప్పటి నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ మేరకు 1910, మార్చి 8న మొదటి మహిళా దినోత్సవం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు తమ సమస్యలపై పోరాటాలు చేస్తున్నారన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నప్పటికీ వివక్షతకు గురవుతున్నారన్నారు. ఈ వివక్షతను అధిగమించాలన్నా.. మహిళల సమానత్వాన్ని సాధించాలన్నా మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు, అశ్లీల చిత్రాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో విద్యార్థులు చదువుకోవాలని, విదేశాల్లో ఉద్యోగాలు లక్షల్లో జీతాలు తీసుకోవాలన్న ఆశతో ఒత్తిడి, మరో వైపు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల వేధింపులను తట్టుకోలేక కొంత మంది, ప్రేమ పేరుతో స్నేహితుల అరాచకత్వానికి ప్రమిదలుగా మారి మరి కొంత మంది తమ ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మహిళా సంఘాలు ఐక్యవేదికలను ఏర్పాటు చేసుకొని మహిళలను చైతన్యపరచాల్సిన అవసర ముందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కార్యదర్శి షేక్ మస్తాన్ బి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి అన్నపూర్ణమ్మ, ఆర్‌టిసి మహిళా కండక్టర్ల విభాగం నుంచి రాజమ్మ, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి రెహనా బేగం, జన విజ్ఞాన వేదిక సమతా విభాగం విజయలక్ష్మి , డికెడబ్ల్యూ కళాశాల విశ్రాంతి లెక్చరర్ భారతీ, ఐద్వా నగర కార్యదర్శి కె.పద్మా, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి ,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ ,జిల్లా అధ్యక్షురాలు టి శివకుమారి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

సదస్సుకు హాజరైన మహిళలు

ఎక్స్‌గ్రేషియో చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పొదలకూరు

మండలంలోని తోడేరు గ్రామంలో గత ఆదివారం పడవ బోల్తా పడిన సంఘటనలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆదివారం ఎక్స్ గ్రేషియో చెక్కులను ఆయన అందజేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు యువకులు మతి చెందిన సంగతి విదితమే. ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల వంతున ఆరు కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు మృతిచెందడ తనను కలిచివేసిందన్నారు. గ్రామంలో అత్యంత విషాదకరమైన సంఘటన జరగడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో కూడా ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. తోడేరు ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనతో ప్రస్తావించారని, మతుల కుటుంబాల పరిస్థితి ని వివరించిన వెంటనే ఆయన ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల వంతున ఆరు కుటుంబాలకు రూ. 30 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేశారని తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు. శశిధర్ రెడ్డి, జి. గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కార్మిక సమస్యల పరిష్కారానికి

ఐక్య పోరాటాలు : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని నరుకూరు సిటిఐయు కార్యాలయంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ మహాసభ జరిగింది. శేషయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందన్నారు. పలు ప్రభుత్వాలు ఆర్టీసీ కార్మికుల పోరాటాలకు స్పందించి సమస్యలు పరిష్కరించాయని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2019 మోటార్ వెహికల్ వాహన చట్టం పార్లమెంటులో ప్రవేశపెట్టి కార్మికులకు ద్రోహం చేస్తోందని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఐక్య ఉద్యమ పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య మాట్లాడుతూ పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టిసి 1 డిపో కార్యదర్శి కె. చంద్రయ్య, టు డిపో కార్యదర్శి ఎన్. పండయ్య, సీఐటీయూ గౌరవాధ్యక్షులు వెంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా తదితరులు పాల్గొని ప్రసంగించారు. టీ. పీ గూడూరు మండల ఆర్‌టిసి నూతన అధ్యక్షులుగా టీ. శీనయ్య, కార్యదర్శిగా ఆర్. సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా ఎం. రామకష్ణలను, 12 మందితో కమిటీ ఏర్పడింది. సమావేశం లో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరశురామయ్య, సిపిఎం, సిఐటీయు, ఆర్టిసి కార్మికులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుబ్రమణ్యం

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆటో కార్మిక సంఘం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని సాలిపేట సెంటర్లో ఆటో యూనియన్ సమావేశం జరిగింది. స్టాండ్ గౌరవాధ్యక్షులు పచ్చా మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజా పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో పోలీస్ ఈ చలానా వేధింపులు ఎక్కువ అయ్యాయన్నారు. ఆర్‌టిఒ దాడులు కొనసా గుతు న్నాయ న్నారు. ఆటో కార్మికులపై జరుగుతున్న పోలీసు, ఆర్‌టిఒ అధికారుల దాడులను ఆపాలని రాజా డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యురాలు కాల్తి రెడ్డి రవణమ్మ మాట్లాడుతూ యూనియన్ అభివద్ధికి సహకారం ఉంటుందన్నారు. సాలిపేట ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మండల అభివృద్ధికి కృషి : వైసిపి

రాపూరు : రాపూరు మండల వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం పోతు కొండ అంకమ్మ తల్లి గుడి దగ్గర ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎపి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,వైసిపి వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఎంఎల్‌సి మేరిగ మురళి హాజరయ్యారు. మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ మార్కెట్ చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి , వైసిపి సీనియర్ నాయకులు కేతు సుబ్బారెడ్డి, శశి రెడ్డి, నెల్లూరు రవీంద్ర రెడ్డి , కలపాటి మధుసూదన్ రెడ్డి ,రేవూరు వరబాబు ఉన్నారు.

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఇంటూరి

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు: పట్టణంలోని పామూరు రోడ్డులో కందుకూరు నియోజకవర్గ టిడిపి నూతన కార్యాలయాన్ని ఆదివారం ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు డాక్టర్ దివి శివరాం, చిట్టిబోయిన చిట్టిబాబు, నియోజకవర్గ పరిశీలకురాలు ఎం. కుసుమకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, వేముల గోపాల్ రావు, మాదాల లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

12న భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -పొదలకూరు

ఈ నెల 12న నెల్లూరు నగరంలోని కొండాయపాలెం గేట్ సమీపంలోని జరిగే జిల్లా యాదవ భవన్ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదవ భవన నిర్మాణ ఆహ్వాన కమిటీ ప్రెసిడెంట్ బొమ్మి నాగ కిషోర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బోగోలు కష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవ భవన్ భూమి పూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, మాజీ మంత్రి పోలిబోయిన అనిల్ కుమార్ యాదవ్, జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బీద రవిచంద్ర ,ఆల్ఫా హేచరీస్ చైర్మెన్ దూడల సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. వైస్ ప్రెసిడెంట్ అనంగి రమణయ్య, రాయి రమణయ్య, శ్యాంప్రసాద్, పడ్డాల.వేమయ్య, వేడిచర్ల రమణయ్య, జి. శ్రీహరి,వార్డెన్ లక్ష్మయ్య ,కాకులూరు చిన్నా ఉన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!

26వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపును కోరుతూ ప్రజా సంఘాలు తమ ప్రచారాన్ని వేగవంతం చేశాయి. ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ , కార్మిక, మహిళా, విద్యార్థి, , యువజన సంఘాలు నగరంలోని పలు డివిజన్లలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా ఎంఎల్‌సి ఎన్నికల భరిలో నిలిచిన పోక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఆదివారం ప్రజాసంఘాలు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టాయి. సిపిఎం ఆధ్వర్యంలో అరిగల వారి వీధి, తాంబరం వారి వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికి, అపార్టుమెంట్లు తిరిగి ఓటర్లను కలిసి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు అల్లాడి గోపాల్, ఎం.నాగేశ్వరరావు , ఎస్ అంజి రెడ్డి, పిల్లిల శ్రీనివాసులు రావు , ఎఎం వజీరు తదితరులు పాల్గొన్నారు, సిపిఎం ఆధ్వర్యంలో మూలపేట ప్రాంతంలోని బట్వాడి పాలెం ప్రాంతాలలో, 2 వ దళం సభ్యులు ఇంటింటికి అపార్ట్మెంట్లో తిరిగి ఓటర్లను నేరుగా కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. అల్లాడి గోపాల్ ,ఎస్ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు తోటపల్లి గూడూరు మండలం, నరకూరు సెంటర్ ఆటో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా ఎంఎల్‌సి ఎన్నికల భరిలో నిలిచిన పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆటో యూనియన్ సమావేశంలో జిల్లా సిఐటియు ప్రజా సంఘాల నాయకులు మూలం రమేష్, మస్తాన్ బి , జి నాగేశ్వరావు, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారు బోయిన రాజా , టిపి గూడూరు మండల సిఐటియు గౌరవాఅధ్యక్షులు వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎన్. పరశురామయ్య పాల్గొన్నారు. నగరంలోనీ 11వ డివిజన్ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ ఆ డివిజన్ పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పి.సూర్యనారాయణ, టి.నారాయణ, ఐ శేషయ్య ఆవుల సుమంత్ , ,పి.సుందర్ ప్రవీణ్, పాల్గొన్నారు. 29వ డివిజన్ పరిధిలోని విఎంఆర్ నగర్‌లో పిడిఎఫ్ ఎంలెసి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. స్థానిక 26వ డివిజన్ పరిధిలోని వేదాయపాలెం, జ్యోతి నగర్ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ ప్రజాసంఘాలు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు అభ్యర్థుల గురించి వివరిస్తూ నిరంతరం యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, మహిళా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్న వారని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఉంటారన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, శాఖ కార్యదర్శి ఎస్‌కె. కాలేషా,పులిని నరసింహారెడ్డి, ఎస్‌కె .చాంద్ భాషా, ఎస్ఆర్. అల్తాఫ్, సిహెచ్. కష్ణ, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రూరల్ పరిధిలో గల 27వ డివిజన్ గాయత్రి నగర్. ప్రాంతంలో నిర్వహించి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల ప్రచారంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ ,కె. కష్ణమూర్తి సిఐటియు కార్యకర్తలు కె. వెంకట్ రెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో..

27వ డివిజన్‌లో..

ప్రజాశక్తి -కందుకూరు : మార్చి13న జరుగుతున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, పి బాబు రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఆదివారం కందుకూరు పట్టణంలోని బందావనంలో బ్యాలెట్‌తో రెండవ విడత ప్రచారం నిర్వహించారు. సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబికుమార్ ఉన్నారు.

కందుకూరులో...

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా

ఈశ్వరీ భూషణం ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రముఖ సాహితీవేత్త, సమీక్షకురాలు, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, కందుకూరుకు చెందిన జి. ఈశ్వరీ భూషణం ఎంపికయ్యారు. ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కతిక అకాడమీ చైర్మన్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు ఆదివారం జారీచేశారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక, చేజర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో 48 గంటలపాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహించనున్నారు. కవులు, కళాకారుల ప్రోత్సాహం కొరకు ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళా ప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య, సాంస్కతిక కార్యక్రమాల ద్వారా ప్రపంచ సాహితీ, కళా చరిత్రలో ఈ బ్రహ్మోత్సవాలు వరల్డ్ రికార్డును కైవసం చేసుకోనున్నాయి. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహితీ సాంస్కతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, చేజెర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కింగ్ ఇంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఎంతో బహత్తర సాహితీ, కళా పండగ నిర్వహణలో తనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించిన చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కు ఈశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఆసక్తి కలిగిన కవులు, కళాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవడం కోసం 9908066242 ఫోన్ నెంబర్‌కు తమ వివరాలు పంపాలని జాతీయ ప్రధాన కార్యదర్శి జి. ఈశ్వరీభూషణం తెలిపారు.

జి. ఈశ్వరీ భూషణం

పలువురు హర్షం

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఈశ్వరీ భూషణంను నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశ్రీ కళావేదిక ప్రకాశం, నెల్లూరు జిల్లాల బాధ్యులు, పలువురు రచయితలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



దామచర్ల సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటూరి

'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు : కొండపిలోని సీతారామ కళ్యాణ మండపంలో జరుగుతున్న కొండపి నియోజకవర్గ టిడిపి విస్తతస్థాయి సమావేశానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం హాజరయ్యారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి దామచర్ల సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మంచి నీటి సరఫరా ప్రారభిస్తున్న దృశ్యం

మంచినీటి సరఫరా ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఆర్‌టిసి బస్ స్టాండ్‌లో 1973-74 సంవత్సరం కందుకూరు జడ్‌పిహెచ్ స్కూల్‌లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల స్నేహ బందం తరపున చల్లటి మంచినీటి సరఫర కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం కె పెద్దన్న శెట్టి, అసిస్టెంట్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, పద్మారావు, ఆర్‌టిసి సిబ్బంది, పూర్వ విద్యార్థులు వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్‌కె సందాని, ఎం ఉమామహేశ్వరరావు, ఎ ఉమామహేశ్వరరావు, గోను గుంట సుబ్రహ్మణ్యం, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఏకాంబరం సత్యనారాయణ, ఉరిమి వెంకట సుబ్బారావు, చలువాది సత్యం, మంచిరాజు మురళీ మోహన్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటాం : జనసేన

ప్రజాశక్తి -గుడ్లూరు : నిరుద్యోగులకు జనసేన అండగా ఉంటుందని జనసేన కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. స్థానిక బిసి కాలనీలోని జనసేన కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. 'క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం తీసుకున్న ప్రతి ఒక్కరికి మల్లికార్జున రావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సభ్యులకు ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనలు ఏవైనా జరిగితే కుటుంబానికి భరోసా ఉంటుందని ఆయన తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల భరోసా కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్ర అభివద్ధి కోసం పాటుపడు తున్నారన్నారు. కందుకూరు మండల అధ్యక్షుడు మదన, గుడ్లూరు మండలం జనసేన సైనికులు అన్నంగి చలపతి శ్రీనివాసులు, కొలకలూరి ఆమోస్ రంగసాయి, ఆలూరు ప్రతాప్ హిమసాగర్, అమ్మిన శెట్టి మాధవరాంబాబు, 'హజరత్ 'రాజశేఖర్ 'సాయి ఉన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో చేపట్టిన నాడు- నేడు పథకం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కోరమాండల్ బాలికా విద్యాపథకం లో భాగంగా పొదలకూరులో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న, ప్రతిభ కలిగిన బాలికలకు ఉపకార వేతనాల చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నాడు -నేడు పథకం వల్ల రాష్ట్రంలో పాఠశాలలు ఎంతగానో అభివద్ధి చెందాయన్నారు. విద్యారంగానికి ఆద్యుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే.. విద్యను పెంచి పోషించి అండగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. నాడు నేడు పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి మోడీ కూడా ఆలోచిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కోరమాండల్ కంపెనీ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాకాణి 100 మంది బాలికలకు ప్రథమ ర్యాంక్ పొందిన వారికి రూ. 5000 ద్వితీయ ర్యాంక్ సాధించిన వారికి రూ. 3500 వంతున పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి, సీనియర్ జోనల్ మేనేజర్ మాధవన్ , ఎస్ ఎన్ డి హెడ్ అలీ, డి హెచ్ ఏ డాక్టర్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రతినిధి రాజారెడ్డి ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : పేదవారి సాయం కోసం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా పట్టణం లో ఆదివారం ప్రతి ఇంటిలో దుస్తులు పాతవి, కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందిస్తోంది. అందులో భాగంగా ఆదివారం సేకరిం చిన దుస్తులు పేదలకు పంపిణీ చేశారు. సంస్థ ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులు మాయం

- ఎస్‌సి, ఎస్‌టి, బిసి నిధులు దారి మళ్లింపు
- సూటిగా ప్రశ్నిస్తున్న దళితులు

ప్రజాశక్తి-అల్లూరు

ఈ సమాజంలో కొన్ని వర్గాలు వారి లబ్ధి కోసం వందల ఏళ్ల తరబడి అణచివేతకు, దాడులకు నిరంతరం దోపిడికి గురవుతున్నారు. రాజ్యాంగ నిర్మాత షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు సంబంధించి అనేక పథకాలను రాజ్యాంగంలో ప్రవేశపెట్టి నూతన అధ్యాయాన్ని సూచించారు. ఇందులో ఉపాధి పొందిన ఎంతమంది హాయిగా జీవిస్తూ కాలం గడుపుతున్నారు. ఆనందాన్ని ఓర్చుకోలేక అనేక పథకాలను రద్దు చేసి జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అనగారిన వర్గాలు రాష్ట్ర ప్రభుత్వంపై బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక హక్కులను రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హరించి వేస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంబంధించిన అనేక నిధులు ఎక్కడా అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో భారత రాజ్యాంగం అమలులో ఉందా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని దళితులు, గిరిజనుల హక్కులను హరించి వేయడంతో ఇదే మీ పరిపాలన అంటూ బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అమ్మఒడి తదితర పథకాలకు ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన పథకాలను అడ్డగోలుగా దారి మళ్లించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రజలను నమ్మించి లూటి చేసిన లక్షలకోట్ల ధనాన్ని ఎక్కడ దాచారో అంటూ చలోక్తులు విసురుతున్నారు. ఈ దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ, ప్రజలకు జాతీయ జెండా ఎగురవేయాలని హుంకుం జారీ చేశారు. ఈ మేరకు మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు, హర్ ఘర్ తిరంగా అంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆదేశాలు ప్రభుత్వం జారీ చేసింది. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిని నమ్మిన ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, వంటనూనె, ఉప్పు నుండి పప్పు వరకు నిత్యం పెంచుకుంటూ పోతే దేశభక్తి ఎక్కడ ఉంటూ నిలదీస్తున్నారు. ఈ దేశంలో సంపన్నులకు పెద్ద పీట వేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారని తెలుపుతున్నారు. ప్రస్తుతం సామాన్యుడు బతికి బట్ట కట్టే పరిస్థితి లేదని ఇది అందరికీ తెలిసిన వాస్తవమేని అంటున్నారు. కరోనా కష్టకాలంలో నిత్యావసర వస్తువులపై రూపాయి తగ్గించిన మోడీ ఈ దేశంలో పెట్టుబడి దారులకు వేల కోట్ల రుణాలు మాఫీ చేశారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిధులు, విదేశీ విద్య అనేక 22 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి సంపన్నులకు కట్టబెడుతున్నారని ఆరోపిస్తున్నారు. దళితులకు, గిరిజనులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను ఈ మూడేళ్ల వ్యవధిలో ఎక్కడ ఖర్చు చేశారో తెలపాలని సవాలు విసురుతున్నారు. ప్రతి ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో అధ్వానంగా అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పట్టించుకునే నాథుడే కరువయ్యారని బోరున విలపిస్తున్నారు. కేవలం దళితులు, గిరిజనులను అణగదొక్కేందుకే ఇలాగా వ్యవహరిస్తున్నారని విరుచుకు పడుతున్నారు. రాజ్యాంగంపై అవగాహన లేకుండా ఎంతో మంది మాట్లాడుతున్నా ఇది తప్పు అంటూ ఖండించక పోవడంలో జగన్మోహన్ రెడ్డి అంతర్యం ఏమిటో తెలుస్తుందని అంటున్నారు. ఇకనైనా ఎస్‌సి, ఎస్‌టి నిధులను దారి మళ్లించకుండా ఖర్చు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శిపాటి భాస్కర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ మూడేళ్ల నాటి నుండి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనార్టీల నిధులను దారి మళ్లించారన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న అనేకమంది నిరాశ్రయులుగా మిగిలి చీకటి బతుకులు బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సబ్‌ప్లాన్ నిధులను ఎక్కడ ఖర్చు చేశారో తెలపాలని కోరారు. ఎక్కడ పట్టినా అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేహక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ మల్లి మాట్లాడుతూ మోడీ, జగన్ ప్రభుత్వంలో దళితులపై దాడులు విపరీతంగా పెచ్చు మీరి పోయాయని విచారం వ్యక్తం చేశారు. హత్యలు, అత్యాచారాలు, బహిరంగ దాడులు విపరీతంగా పెరిగాయని దుయ్యబట్టారు. కార్పొరేషన్, సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు ప్రగల్భాలు పలకడం జగన్మోహన్ రెడ్డికి ఎంత వరకు సమంజసమని ఆరోపించారు. మూడేళ్లు గడిచినప్పటికీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా అందులో నిధులు లేవని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల చైర్మన్లు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : వైసిపి తరఫున తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు. పట్టణంలోని 5, 12, 13, 15, 17వ వార్డులలో జెసిఎస్ కో ఆర్డినేటర్, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, మాజీ ఎఎంసి చైర్మన్ ఇందూరు వెంకటరమణా రెడ్డి, యువ నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండా చిన వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మహబూబ్ బాషా, నలిశెట్టి శీనయ్య, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, జమీర్, పూసల వెంకటరమణయ్య, సుల్తాన్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గెలుపు నిరుద్యోగుల పాలిట వరం కాగలదని వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి జలదంకి మండలం కొత్తపాలెం గ్రామంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎరుకలరెడ్డి, సోమవరప్పాడు, నాయకుడు అన్నారెడ్డి చంద్రారెడ్డి, సర్పంచ్ చేరెడ్డి మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని విరువూరు, కృష్ణం రాజు పల్లి, గ్రామాలలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా ఆదివారం మధుసూదన్ రావు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మద్దినేని వెంగల రావు, మాలెం హజరత్ రెడ్డి, రఘురాములు రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావుల సూచనల మేరకు ఆదివారం మండలంలోని రావలకొల్లు, ఏపినాపి, పోలంపాడు పంచాయతీలో సర్పంచులు పూసాల వెంగప నాయుడు, పాములూరి వరప్రసాద్, కల్లూరి రేష్మ మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు చీమల తాతయ్య, కల్లూరి చంద్రమౌళి, మాజీ పార్టీ అధ్యక్షుడు చాగంటి జయరామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చంద్ర అబ్బయ్య నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, మాజీ సర్పంచులు ఐతా రమణయ్య, నలపనేని చంద్రమౌళి, ఉసా మాల్యాద్రి, భాస్కర్, సర్పంచ్ మాధవ, మాదాల శ్రీను, పల్లపోతు సూర్యప్రకాష్ రావు, రఘురామయ్య మాజీ సర్పంచ్ పూసాల మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి శాసనమండలి ఎన్నికలు నాంది పలకాలని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీధర్ గార్డెన్ లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఆత్మీయ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరి మురళి కన్నబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఎన్నికలపై నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ ఉన్నత విద్యావంతుడైన శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కన్నబాబు మాజీ జెడ్పి చైర్మన్ బొమ్మ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకురాలు సునీత పరిశీలకుడు రాములు, రాష్ట్ర మహిళా పులిమి శైలజ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెల్లకూరి శ్రీనివాసరెడ్డి, దావా పెంచలరావు, వెంకటసుబ్బ నాయుడు చంద్రారెడ్డి , గౌస్ బాషా, తదితరులున్నారు.

కబ్జాలో గిరిజనుల భవనం

- నిర్లక్ష్యంగా ఐటిడిఎ అధికారులు
- గిరిజనులకు తీవ్ర అన్యాయం
- 20 ఏళ్ల నుండి గోదాముగా ఉన్న వైనం

ప్రజాశక్తి-అల్లూరు

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ఎక్కడాకూడా ఇసుమంతైన వివక్షత లేదంటూ పాలకులు అద్భుత ప్రసంగాలు చేసి మెప్పించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హర్ ఘర్ తిరంగా అనే కొత్త నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చిన సంగతి అందరికీ తెలిసిన సంగతి విధితమే. ఈ దేశంలో కొన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పటికీ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు. కాగా ప్రచార ఆర్భాటాలు తప్ప ఈ దేశంలో భూస్వాముల పెత్తనంతో తల్లడిల్లి పోతున్నామని గిరిజన జాతికి ఇంకా పూర్తి స్వాతంత్ర్యం రాలేదని పలువురు వాపోతున్నారు. అల్లూరు నగర పంచాయతీలో కూత వేటుకు దగ్గరగా ఉన్న రామాపురం గిరిజన కాలనీలో ప్రభుత్వ సొమ్ముతో కళ్యాణ మండపాన్ని సుమారు 20 ఏళ్ల నాడు ఏర్పాటు చేశారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఒక వ్యక్తి కబంధహస్తాలలో ఈ కళ్యాణ మండపం కబ్జాకు గురైంది. ఇందులో ప్రతేడాది ధాన్యాన్ని నిల్వ చేసుకొని దర్జాగా అనుభవిస్తూ తన సొత్తు అంటూ వ్యవహరిస్తున్నాడు. కళ్ల ముందే ఇంత అన్యాయం జరుగుతుంటే గిరిజనులు ఏమీ చేయరని నిస్సాయస్థితిలో ఉండిపోయారు. తమగోడు



కబ్జా కోరల్లో ఉన్న గిరిజనుల కళ్యాణ మండపం

ఐటిడిఎ అధికారులకు వెళ్లబోసుకొని ఫిర్యాదు చేసినా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించనా ఎక్కడైనా నోరు మెదిపితే అధికారులు ఆ వ్యక్తికి సమాచారమిచ్చి తమపై దాడులకు ఉసిగొలుపుతున్నారని తెలిపారు. బహిరంగంగా తమపై దాడులు చేయడమే కాక గ్రామం నుండి వెళ్లగొడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమకు న్యాయం చేసే నాథుడే కరువయ్యారని తెలియజేశారు. కళ్ల ముందే ఇంత అన్యాయం జరుగుతుంటే పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వారన్నారు. తమ గ్రామానికి వచ్చే ప్రతి రాజకీయ నాయకుడు సూక్తులు వెల్లడించి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం మీకే నంటూ మాటల గారడి తప్ప ఇంకేమీ లేదన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని వారన్నారు. వయోవృద్ధులు, చంటి పిల్లలు తలదాచుకునేందుకు కళ్ల ముందే పెద్ద బిల్డింగు ఉన్న అక్కరకు రాకుండా పోయిందని విచార వ్యక్తపరిచారు. తమ కోసం నిర్మించిన కళ్యాణ మండపంలో తమ జాతి ప్రజలు ఒక్క వివాహం కూడా చేసుకోలేదని బోరున విలపించారు. కబ్జా చేసిన వ్యక్తిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇంతవరకు ఐటిడిఎ అధికారులు గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరించకపోవడం చాలా దారుణమని వ్యాఖ్యానించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆ గ్రామస్తులు వివరించారు.

సిపిఎం మండల కార్యదర్శి పాటి భాస్కర్ మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన కళ్యాణ మండపాన్ని కబ్జా చేయడం దుర్మార్గం. వారికి చెందిన భవనాన్ని వారికే అప్పగించాలి. ఈ మేరకు అందుకనుగుణంగా గిరిజనులకు న్యాయం చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కబ్జా చేసిన వ్యక్తిని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రకాశం, నెల్లూరు జిల్లాల చైర్మన్ దాసరి పోలయ్య మాట్లాడుతూ ప్రస్తుతమున్న కాలంలోనూ గిరిజనులపై దాడులు, అరాచకాలు మితిమీరి పోతున్నాయి. గిరిజనులపై దాడులు ఆపి, వారికి చెందిన కళ్యాణ మండపాన్ని వారికి అప్పగించి, నిందితుడిని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

క్రికెట్ ఆడుతున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

స్థానిక జెడ్‌పి గ్రౌండ్‌లో ఆదివారం లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి బ్యాటింగ్ చేసి క్రీడలు ప్రారంభించారు. తదుపరి సరదాగా కాసేపు క్రికెట్ ఆడారు. జిల్లా లెదర్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఎంఎల్‌ఎ చేతుల మీదుగా రూ.25వేలు ప్రైజ్‌మనీ అందించారు. "కలికి యానాదిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్" ద్వారా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు రూ.10వేలు వైసీపీ కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు యువత కూడా, గేమ్స్ పార్టిసిపేట్ చేసి రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి కావలి నియోజకవర్గనికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా పలుసూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి కామయ్య, షాహుల్, హమీద్, ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌లో బిఎంఆర్

ప్రజాశక్తి-కావలి

గత రెండు రోజుల నుండి వైజాగ్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న "గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ 2023" కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త, కావలి మాజీ ఎంఎల్‌ఎ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతంలో పోర్టులు, హార్బర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందు తుందని, దీనిద్వారా ఎగుమతులకు, దిగుమతులకు సులభతరం అవుతుందని, అనేకమంది ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు వీలుకలుగుతుందని సమ్మిట్‌లో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం' ఒక్క ఫోన్‌కాల్'తో పెట్టుబడీదారుల పనులు సులభతరం చేసే విధంగా చర్యలు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి మంచి ఆలోచనలతో ముందుకెళు తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని ప్రతిఒక్కరూ అభినందించాలన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ మాత్యుల వారిని మర్యాద పూర్వకంగా కలిసి, సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి కృషిపై చర్చించినట్లు ఈ సందర్భంగా బీదమస్తాన్ రావు తెలియజేశారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణవాసులు గుమ్మ.మానస, వారి మరిది గుల్లపల్లి నాగేంద్ర బాబు పుట్టిన రోజు సందర్భంగా కావలి పట్టణం పరిసరప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పేద పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. అలాగే మరో దాత కావలి పట్టణం క్రిష్టియన్‌పేట నివాసులు పిల్లి.మిల్టన్, వారి తమ్ముడు పిల్లి.డేవిడ్ ప్రియ కుమార్, పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు వెంగళరావు నగర్లోని సంస్థ కార్యాలయంలో అన్నదానంతో పాటు బుక్స్,పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు గుమ్మ.మానస, పిల్లి.మిల్టన్, ఆడంబరాలకు పోయి వృథా ఖర్చులు చేయకుండా పేద పిల్లలకు ఆకలితీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న గుల్లపల్లి నాగేంద్ర బాబుకి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పిల్లి.డేవిడ్ ప్రియకుమార్ పవిత్రలకు శాంతి కలగాలని కోరారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ఇందుకూరుపేటలో...

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి, టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి తమ ఓట్లతో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇందుకూరుపేట మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్.కె.చాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు పంచాయతీలోని పలు శాఖల అధికారులను, గ్రాడ్యుయేట్లను కలిసి తమ ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అజయ్, మనోహర్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 13వ తేదీ జరగనున్న శాసనమండలి ఎంఎల్‌సి ఎన్నికలలో పోటీ చేస్తున్న పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజాసంఘాల నాయులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 12, 13 వార్డులలో ప్రజాసంఘాల నాయకులు మూలి వెంగయ్య, గంటా లక్ష్మీపతి, ఆత్మకూరు నాగయ్య, మలబంటి నాగేంద్ర, పఠాన్ యస్థాని బాషా, లక్కు ప్రసాద్ పేమల వెంకటయ్య విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యలు గుర్తెరిగి, వాళ్ల పక్షాన పోరాడే వారే పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు వారిని గెలిపించుకుంటే శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయల సమస్యలపై గళం విప్పుతారని ఓటర్లకు తెలియజేశారు.

ప్రజాశక్తి-నెల్లూరు : 13వ తేదీ జరుగుతున్న శాసనమండలిలో ప్రజావాణిని వినిపించే పిడిఎఫ్ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ. వెంకటేశ్వర రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలం ములుమూడి గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆలూరు తిరుపాలు, ఏ అనిల్, ఎస్కే అమీర్ బాషా, తుపాకుల వెంకటేశ్వర్లు, సండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగం ఉపాధ్యక్షులు, ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావుని ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, కృష్ణా జిల్లా, పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, కావలి నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు వర్ల కుమార్, రాజా పరామర్శించారు. కాగా వికలాంగుల కాలనీలో అక్రమ కట్టుబడులను ఆపాలని కోరుతూ మండవ వెంకట్రావు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ సంఘటనకు స్పందించిన టిడిపి నేతలు ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఎటువంటి సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడే పార్టీ నాయకులను అభినందిస్తున్నానని, తమకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

మండవ వెంకట్రావును పరామర్శిస్తున్న టిడిపి నేతలు

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మోహిని ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి గరుడ సేవ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వారి మొక్కుబడులు తీర్చుకున్నారు.

సీనియర్ సిటిజన్లకు రాయితీ కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్‌కు ప్రయాణం సమయంలో బస్సుల్లో కల్పిస్తున్న రాయితీలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం రైళ్లలో కూడా అమలు చేయాలని సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది ఇస్కలసాయి ప్రసాద్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ ఆర్థికంగా బలహీనపడి, వయోభారంతో ఇతరులు మీద ఆధారపడి ఉంటారన్నారు. ఎక్కడికైనా దూర ప్రయాణం చేయవలసి వస్తే, రైళ్లలో సీనియర్ సిటిజన్స్‌కు రాయితీ లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో కరోనాకు ముందు రాయితీ ఉండేదన్నారు. నేడు లేకపోవడం వల్ల రైళ్లలో అధిక ఛార్జీలు చెల్లించ లేక ప్రయాణం చేయలేక ఉపసంహరించుకొంటున్నారు. కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ రైళ్లలో ఆధార్‌కార్డు మీద రాయితీ ఇచ్చినట్లయితే సుదూర ప్రాంతాలకు, ముఖ్యంగా హాస్పిటల్‌కు చేరుకునేందుకు సురక్షిత ప్రయాణం, వయోవృద్ధులకు ఈ రాయితీ చాలా ఉపయోగమని సాయి ప్రసాద్ తెలిపారు.

నేడు వైకుంఠసమారాధన

ప్రజాశక్తి-ఉదయగిరి

వెంకటరత్నమ్మ (ఫైల్)

ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి, ఉదయగిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి తల్లి స్వయంపాకుల వెంకటరత్నమ్మ వైకుంఠసమారాధన సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆదివారం శాంతికుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ తమ సొంత గ్రామం కంపసముద్రంలో తల్లి వెంకటరత్నమ్మ వైకుంఠసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులకు కుటుంబ సమేతంగా ఆహ్వానం పలుకుతున్నట్లు ఆమె తెలిపారు.

జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రంలో ఆదివారం జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణయ్య పాల్గొని వైద్య సేవలందించారు. డాక్టర్ రామచంద్రారెడ్డి హాస్పిటల్‌లోని సిబ్బంది కూడా పాల్గొని సేవలందించారు. ప్రతి రెండు నెలలకోసారి ఈ కార్యక్రమం చేపడుతున్న నిర్వాహకులు తెలియజేశారు.



రోగుల సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్ ఎం వి రమణయ్య

విషయాలు తెలియజేస్తున్న దృశ్యం

మందులు అందజేస్తున్న దృశ్యం

CHANGE OF SURNAME

I, PULIMI SIREESHA W/o PULIMI NARENDRA (Old Name) Bearing Passport No. S6254907 resident of D.No. 28-3-21, Sriram Nagar Colony, Mypadu Gate, Nawabpet, Nellore, SPSR Nellore Dt.(A.P). Shall henceforth be known as

VULLI SIREESHA
D/o VULLI VEERA VENKATESWARA RAO
(New Name)